విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సేవలపై ఆరా తీస్తున్న మండల ప్రత్యేకాధికారి రాంపతి

- **మండల ప్రత్యేక అధికారి రాంపతి**

పెన్‌పహాడ్, డిసెంబర్ 19 : సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం విహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాంపతి అన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం, పెన్‌పహాడ్, అన్నారం బ్రిడ్జి, పొట్లపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలు రకాల రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలోని నర్సరీలు, శ్మశాన వాటికలు, వర్మికంపోస్టు షెడ్‌లను పరిశీలించారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లను సందర్శించి సిబ్బంది అందిస్తున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీఓ రవి, ఈసీ ఏక స్వామి, కార్యదర్శులు విద్యాధర్, శివకుమార్, సతీశ్, జ్యోతి, శ్రీదేవి, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

మాదక ద్రవ్యాల రవాణా చేస్తే కఠిన చర్యలు

- **డీఎస్పీ నాగభూషణం**

గంజాయి బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ నాగభూషణం

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 19 : మాదవ ద్రవ్యాలు రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగభూషణం అన్నారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో గంజాయి బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించి మాట్లాడారు. గంజాయిపై సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య యాగం

యాగంలో పాల్గొన్న భక్తులు

బొడ్రాయిబజార్, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్ఠి మహోత్సవాల సందర్భంగా మంగళవారం సుబ్రహ్మణ్య యాగాన్ని ఘనంగా నిర్వహించారు. నారాయణ బలి పూజ, సుబ్రహ్మణ్య యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రెంటాల సతీశ్‌శర్మ, దేవాలయ కమిటీ సభ్యులు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, అనంతుల శ్రీనివాస్, సుబ్రహ్మణ్య సేవా సమితి వాసా కృష్ణ బృందం పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

- **డీఎంహెచ్ఓ కోటాచలం**

నేరేడుచర్ల, డిసెంబర్ 19 : ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్యాధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవనం జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. ప్రతి మంగళవారం నేరేడుచర్ల పీహెచ్‌సీలో కొనసాగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ఆయన అకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆరోగ్య జీవనానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రోగులకు వివరించాలన్నారు. గర్భిణీలు ఐరన్ ఎక్కువగా లభించే ఆకుకూరలు, బెల్లంపట్టి, తాజా పండ్లు తీసుకోవాలన్నారు. రక్తం తక్కువగా ఉంటే వెంటనే దవాఖానకు వచ్చి వైద్యులను సంప్రదించి ఐరన్ మందులు తీసుకోవడంతో పాటు ఇంజక్షన్ తీసుకోవాలని చెప్పారు. అంతకుముందు ఆస్పత్రిలోని వార్డులు, ల్యాబ్, ఫార్మసీ, హోమియో క్లినిక్ గదులను పరిశీలించారు. నిత్యం ఆస్పత్రిని శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నాగిణి, శృతి, సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, జయమ్మ, యూడీసీ త్రినాథ్, ల్యాబ్ టెక్నిషియన్ జగదీశ్వర్, పార్మసిస్ట్ హేమలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నేరేడుచర్ల, డిసెంబర్ 19: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కన్వీనర్ వాసా పల్లయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీలను ప్రతి రోజు శుభ్రం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, కోశాధికారి వాస కరుణాకర్, నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు పావని, లక్ష్మి, మాలాంబి, పీఓడబ్ల్యు మండల కార్యవర్గ సభ్యులు రమణ, ఫాతిమా, దుర్గమ్మ, మంగమ్మ, సజీదా, లక్ష్మమ్మ, శ్యామ్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- **ఎమ్మెల్యే మందుల సామేల్**

తుంగతుర్తి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి, డిసెంబర్ 19 : ప్రజా సమస్యల పరిష్కరానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిని సహించేది లేదన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ముఖ్యంగా మంచినీరు, తాగునీరు, విద్యుత్, వైద్యం, విద్య అందించడం అందరి బాధ్యత అన్నారు. ప్రభుత్వ దవాఖానకు అదనపు డాక్టర్‌ను రప్పించడానికి కృషి చేస్తానని తెలిపారు. కలెక్టర్‌తో మాట్లాడి కస్తూర్బా బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాలకు ఆదేశించారు. అలాగే సర్పంచులకు రావాల్సి బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను కోరారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్‌రావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులతో మమేకమై సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, తాసీల్దార్ యాదగిరిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, ఎంపీటీసీలు మడ్డి నాగలక్ష్మి, కృష్ణమూర్తి, వంటల కృష్ణ, ఎలైజర్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు నల్లు రామ్ చంద్రారెడ్డి, గుజ్జ పూలమ్మ, యాకూనాయక్, వీరోజి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీల్లో నాణ్యమైన విత్తనాలు నాటాలి

- **ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు**

సూర్యాపేట రూరల్, డిసెంబర్ 19 : నర్సరీల్లో నాణ్యమైన విత్తనాలు నాటాలని, విత్తనాలు నాటిన పది రోజుల్లో మొక్కలు వచ్చే విధంగా పని చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లోని నర్సరీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మొక్కలు ఏపుగా పెరుగాలంటే ప్రతి రోజు నీళ్లు పోయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు

సూర్యాపేట అర్బన్, డిసెంబర్ 19 : జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా పని చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల ప్రభుత్వ కళాశాలలో ఏసీపీ ఓకేషనల్ కోర్సు బోధించుచుటకు గాను బీఎస్సీ అగ్రికల్చర్ పూర్తి చేసిన అభ్యర్థులు, నిమ్మికల్ కళాశాలలో కెమిస్ట్రీ బోధించేందుకు పీజీ పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తులను ఈ 23లోపు జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

23 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నాగారం, డిసెంబర్ 19 : నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కరుణ యువజన సంఘం ఆధ్వర్యంలో సీఎస్ఐ సెంటర్‌లో నిర్వహించే కబడ్డీ క్రీడోత్సవాలను విజయవంతం చేయలని ఆ సంఘం యువజన అధ్యక్షులు వేల్పుల వెంకన్న, సందీప్, శేఖర్, అఖిల్, కరునాకర్, మణికుమార్‌లు కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్న క్రీడల్లో గెలుపొందిన వారికి ప్రథమ 10016, ద్వితీయ 8016, తృతీయ 6016, చతుర్థ 5016లతో పాటు షీల్డ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ 300లు చెల్లించి 9652180361, 7995839111, 6303591488కు సంప్రదించాలన్నారు.

22న పెన్‌పహాడ్ మండల సమావేశం

పెన్‌పహాడ్, డిసెంబరు 19 : ఈనెల 22న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం ఓప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కోఆప్షన్ సభ్యులతో పాటు అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

'ఆరోగ్య మహిళ'కు విశేష స్పందన

మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి ఆశ్రితారెడ్డి

నూతనకల్, డిసెంబర్ 19 : రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం తీసుకు వచ్చిన ఆరోగ్య మహిళ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తున్నది. ప్రతి మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారు. మంగళవారం 44 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేయగా అనుమానం ఉన్న 12 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తారమ్మ, వెంకట్‌రెడ్డి, ఆనంద్, సీతారామ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నూతనకల్, డిసెంబర్ 19 : మండలంలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన ఉగ్గిడి గంగయ్య ఇటీవల అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కుటుంబ సభ్యులను మంగళవారం గ్రామ సర్పంచ్ చూడి లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకుడు పన్నాల సైదిరెడ్డి పరామర్శించి 50 కేజీల బియ్యం, రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేశ్, వార్డు సభ్యులు యాదగిరి, గట్టయ్య, లింగయ్య, గురువయ్య, సత్తయ్య, యల్లయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

బియ్యం అందజేత

అర్వపల్లి : మండలంలోని పర్సాయపల్లి గ్రామానికి చెండిన కడియం నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రా బీఆర్ఎస్ బొల్లంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గోసుల విజయ్‌కుమార్ 50 కిలోల బియ్యాన్ని మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కోనేటి రంగయ్య, ఖమ్మంపాటి సందీప్ పాల్గొన్నారు.

అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలి

- **బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యారవి**

పాలకవీడు, డిసెంబర్19: అర్హులందరికీ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ దుకాణాల సంఖ్య పెంచాలని, నాణ్యమైన సన్నబియ్యం అందచేయాలని ఆయన కోరారు.

వృత్తి నైపుణ్యాభివృద్ధి బృందం జడ్పీహెచ్ఎస్ సందర్శన

నేరేడుచర్ల, డిసెంబర్ 19 : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం వృత్తి నైపుణ్యాభివృద్ధి పరిశీలన బృందం సందర్శించింది. ప్రతి తరగతిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, నోటు పుస్తకాలు, జవాబు పత్రాలు, సంబంధిత రికార్డులను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రభుత్వం నిర్దేశించిన ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల నిర్వహణ తీరును తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు.

నేడు బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

తిరుమలగిరి/ మోత్కూరు, డిసెంబర్ 19 : తిరుమలగిరి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో బుధవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ శోభన్‌బాబు, మోత్కూరు మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నియోజక వర్గ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీఎల్ఓలకు శిక్షణ

అర్వపల్లి, డిసెంబర్ 19 : తాసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బీఎల్ఓలకు శిక్షణ ఇచ్చారు. ప్రత్యేక ఓటరు సవరణ ఎలా చేయాలో అన్న విషయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఏఎంఎల్‌టీ సైదులు, రెవెన్యూ సిబ్బంది, బీఎల్ఓలు పాల్గొన్నారు.